క్లుప్తంగా

విద్యార్థులకు నాణ్యమైన విద్య

• డీఈవో వెంకటలక్ష్మమ్మ


విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

గొలుగొండ: విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యనందించాలని జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ తెలిపారు. ఏఎల్ పురం జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆమె గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నోట్‌బుక్స్, వర్కుబుక్స్‌ను పరిశీలించారు. ఉపాధ్యాయుల పాఠ్యాంశ బోధన సమయంలో ఆమె విద్యార్థులతో కలసి పాఠాలు విన్నారు. భోజనంపై విద్యార్థుల విద్యా ప్రమాణాలను పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి మంచి విద్యనందించినప్పుడే విద్యార్థులు ఉన్నత స్థానాలను వెళ్తారని తెలిపారు.

ఎం. కృష్ణాపురం తాత్కాలిక సర్పంచ్‌గా చారుమతిదేవి

మాడుగుల రూరల్: ఎం. కృష్ణాపురం తాత్కాలిక సర్పంచ్‌గా వడ్డాది చారుమతి దేవిని నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. సర్పంచ్ మెల్లి రాజ్యలక్ష్మి వ్యక్తిగత కారణాల వల్ల గత నెల 13న తన పదవికి రాజీనామా చేశారు. ఉప సర్పంచ్‌గా వ్యవహరిస్తున్న చారుమతి దేవిని తాత్కాలిక సర్పంచ్‌గా నియమించారు. ఆరు మాసాల వ్యవధిలో పూర్తిస్థాయి సర్పంచ్‌ను అధికారికంగా వార్డు సభ్యులు ఎన్నుకుంటారని ఎంపీడీవో ఆర్. కాశీప్రసాదరావు గురువారం తెలిపారు.

వివేకానంద స్ఫూర్తిదాయకం


విద్యార్థులకు వివరిస్తున్న హెచ్‌ఎం కామేశ్వరరావు, అమృతరావు

కె.కోటపాడు: స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని యువత సేవా మార్గంలో పయనించాలని హెచ్‌ఎం కామేశ్వరరావు, గణిత ఉపాధ్యాయుడు జె.అమృతరావు అన్నారు. ఎ.కోడూరు హైస్కూల్‌లో స్వామి వివేకానంద, అల్లూరి సీతారామరాజు విశిష్టత, ఔన్నత్యాలను విద్యార్థులకు గురువారం వీరు వివరించారు. మంచిగా చదువుకుని సమాజానికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.రమాదేవి, అనురాధ, సత్యారావు పాల్గొన్నారు.

సిమెంటు బెంచీల ఏర్పాటు


సిమెంటు బెంచీలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

మాడుగుల రూరల్: ఎం. కోడూరులో మోదమాంబ ఆలయం వద్ద దాతల సహకారంతో నాలుగు సిమెంటు బెంచీలను ఏర్పాటు చేశామని సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు గురువారం తెలిపారు. స్వర్గీయ త్రాచుల అచ్చిబాబు(కాసులు), మాణిక్యం దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు కానిస్టేబుల్ కొండలరావు రెండు సిమెంటు బెంచీలను, శ్రీనాథు ప్రసాదు జ్ఞాపకార్థంగా భార్య రత్నకుమారి, కుమారులు రాజేష్, లక్ష్మీరావు, కుమార్తె వరలక్ష్మి మరో రెండు బెంచీలను ఏర్పాటు చేశారు. దాతలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదానానికి బియ్యం వితరణ


బియ్యం అందజేస్తున్న అప్పలనాయుడు దంపతులు

మాడుగుల రూరల్: స్థానిక షిర్డీ సాయినాథుని మందిరంలో అన్నసమారాధన కార్యక్రమానికి ఎం.కోడూరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు దంపతులు 30 కిలోల బియ్యం, రూ.500 ఆలయ కమిటీకి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మండల సతీష్ తదితరులు అభినందించారు.

అల్లూరి ఆశయ సాధనకు కృషి


నర్సీపట్నం: అల్లూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

• సీతారామరాజు జయంతి వేడుకల్లో వక్తలు
• దేవరాపల్లిలో ఎమ్మెల్యేలు బండారు, పంచకర్ల ఘన నివాళి
• నర్సీపట్నంలో శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే గణేష్


నాతవరం: ఉద్యమ నేత బత్తుల కృష్ణను సత్కరిస్తున్న గిరిజనులు


నర్సీపట్నం: డిగ్రీ కళాశాలలో అల్లూరి విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు


దేవరాపల్లిలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీవో అప్పలరాజు


మాడుగుల : అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజారామ్


నాతవరం హైస్కూల్‌లో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జెడ్పీటీసీ అప్పలనర్స

దేవరాపల్లి: స్థానిక రైవాడ అతిథి గృహంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ఎస్. అప్పలరాజు, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని, పంచాయతీ కార్యదర్శులు అల్లూరికి నివాళులర్పించారు.

నర్సీపట్నం: అల్లూరి 127వ జయంతి వేడుకలను గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పార్టీ సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసిపాత్రుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, మండల యూత్ నాయకుడు దన్నిన నానాజీ, పార్టీ నాయకులు పెట్ల అప్పలనాయుడు, మాకిరెడ్డి సత్యనారాయణ, కర్రి శ్రీనువాసరావు, బేతిరెడ్డి విజయ్, తమరాన శ్రీను, సుర్ల నాయుడు, నిర్జోగి శ్రీనువాసరావు పాల్గొన్నారు.

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో అల్లూరి విగ్రహానికి ప్రిన్సిపాల్ డాక్టరు ఎస్.రాజు అధ్యాపకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అధ్యాపకులు పాల్గొన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో అల్లూరి చిత్రపటానికి గ్రంథపాలకురాలు దమయంతి, జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.త్రిమూర్తులరెడ్డి పుష్పాంజలి ఘటించారు.

మాడుగుల/రూరల్: బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్య్ర సమరయోధుడు అల్లూరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం కట్టాలని ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఘన నివాళులర్పించారు. ఎంపీడీవో ఆర్. కాశీప్రసాదరావు, ఈవోపీఆర్డీ పి.ఎల్.ఎల్. మీనాకుమారి, ఎంపీటీసీలు పోలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, కోఆప్షన్ సభ్యురాలు షేక్ ఉన్నీసా, జనసేన నాయకుడు రొబ్బా మహేష్ పాల్గొన్నారు. సర్పంచ్ యడ్ల కళావతి, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు సారథ్యంలో స్థానిక బస్టాండు ఆవరణలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరటా నర్సింహమూర్తి నివాళులర్పించారు. గౌరీపట్టపు వెంకటరమణ పాల్గొన్నారు.

నాతవరం: విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు పైల పోతురాజు కోరారు. స్థానిక హైస్కూల్‌లో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి వారు ఘన నివాళులర్పించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. అల్లూరి నడయాడిన సరుగుడు శివారు దద్దుగుల, సుందరకోట గ్రామాల్లో గిరిజనులు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గిరిజన ఉద్యమ నేత, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు బత్తుల కృష్ణను గిరిమిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి బండి గంగరాజు, గిరిజనులు సత్కరించారు. ఉద్యమ సమయంలో అల్లూరి శిక్షణ ఇచ్చిన విల్లు, బాణాలను చేతబూని నినాదాలు చేశారు. అనంతరం పలు అంశాలపై తీర్మానించారు. నాతవరం సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శెట్టి లచ్చబాబు, వర్తక సంఘం అధ్యక్షుడు తూతిక నాగేశ్వరరావు, పీఎంసీ మాజీ చైర్మన్ రెడ్డి వరహాలబాబు పాల్గొన్నారు.

మాకవరపాలెం: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మురళీమోహన్‌రావు, సిబ్బంది అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెవెన్యూ కార్యాలయం పక్కనే అల్లూరి విగ్రహానికి టీడీపీ, బీజేపీ నేతలు నివాళులర్పించారు. తామరంలో తూర్పుకాపు సంఘ మండల అధ్యక్షుడు గొంతిన హరిబాబు అల్లూరికి నివాళులర్పించారు. తూటిపాల పాఠశాలలో ఓ విద్యార్థి అల్లూరి వేషధారణలో ఆకట్టుకున్నాడు. బీజేపీ నేతలు రాంబాబు, మర్రి నాయుడు, టీడీపీ నేతలు అల్లు రాము నాయుడు, రుత్తల శేషుకుమార్, డీటీలు శంకర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

చోడవరం: చోడవరం ఏఎంసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో గోవాడలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ దొరల గుండెలను వణికించి, విశాఖ జిల్లా కీర్తిని చాటిన అల్లూరి పేరును పాడేరు జిల్లాకు పెట్టిన మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రుణం తీర్చుకోలేనిదన్నారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. గోవాడ కోఆపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షుడు బెహరా సత్యారావు, ఉప సర్పంచ్ ఏడువాక నాగేశ్వరరావు, వార్డు మెంబరు ఏడువాక చిన్నంనాయుడు, మజ్జి ఆనంద్, సరకాన సన్నిబాబు, నక్కా శ్రీనువాసరావు, సేనాపతి శ్రీనివాసరావు, ఏడువాక రాము పాల్గొన్నారు. స్థానిక తహసీల్దార్ వేణుగోపాలరావు తన కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

బుచ్చెయ్యపేట: వడ్డాది ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ అన్నపూర్ణ అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు ప్రభ, నారిబాబు, విజయ్‌కుమార్, నర్సింహమూర్తి, సుధీర్, సునీత, అచ్చియమ్మ పాల్గొన్నారు.


మాకవరపాలెం: అల్లూరికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్, సిబ్బంది


చోడవరం: అల్లూరి జయంతి వేడుకల్లో తహసీల్దార్ వేణుగోపాలరావు, రెవెన్యూ సిబ్బంది

రోలుగుంట: కుసుర్లపూడిలో అల్లూరి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొర్లె రామన్, సర్పంచ్ మడ్డు అప్పలనాయుడు, సీతారామరాజు యువజన సంఘం సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బుచ్చింపేటలో అనిమిరెడ్డి రమణ, కర్రి రామునాయుడు, జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి ఎం.రాజశేఖర్, నవతరం యువజన సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు, జ్ఞాపికలను ప్రదానం చేశారు.


మాకవరపాలెం: అల్లూరి విగ్రహానికి టీడీపీ, బీజేపీ నేతల నివాళి



మాకవరపాలెం: తూటిపాలలో అల్లూరి వేషధారణలో విద్యార్థి


రోలుగుంట: కుసుర్లపూడిలో అలూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నాయకులు


రోలుగుంట: బుచ్చింపేట విజేతలకు బహుమతి అందజేస్తున్న హెచ్‌ఎం చంద్రశేఖర్


బుచ్చెయ్యపేట: వడ్డాది కాలేజీలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

డివిజనల్ పంచాయతీ అధికారి మూర్తి


ట్యాంకు ఎక్కి నీటిలో క్లోరినేషన్ చేయిస్తున్న డివిజనల్ పంచాయతీ అధికారి మూర్తి


రొంగలినాయుడుపాలెంలో అవగాహన కల్పిస్తున్న ఎంఈవో ప్రసాద్


తూటిపాలలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, వైద్య సిబ్బంది

నాతవరం: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నర్సీపట్నం డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్.ఎస్.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో అతిసార కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. విధిగా తాగునీటి వనరులను క్లోరినేషన్ చేయాలన్నారు. నాతవరంలో క్లోరినేషన్ చేయించారు. పంచాయతీ విస్తరణాధికారి ఎస్.ఎస్.మూర్తి, కార్యదర్శులు శ్రీను, చినబాబు పాల్గొన్నారు.

కె.కోటపాడు: అతిసార బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంఈవో డీవీడీ ప్రసాద్ తెలిపారు. గురువారం రొంగలినాయుడుపాలెం పాఠశాలలో వైద్య సిబ్బందితో కలిసి ఆయన సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు సూరిబాబు, ఏఎన్‌ఎం సత్యవేణి పాల్గొన్నారు.

మాకవరపాలెం: డయేరియా, మలేరియా వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గురువారం తూటిపాలలో వైద్య సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి బాబూరావు పాల్గొన్నారు.

సర్వేను అడ్డుకున్న గిరిజనులు

దేవరాపల్లి: అనంతగిరి మండలం సరియా జలపాతం వద్ద రిజర్వ్ ఫారెస్టులో హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం కొంతమంది చేపడుతున్న సర్వేను గిరిజనులు గురువారం అడ్డుకున్నారు. ఈ క్రమంలో వాగ్వాదం చోటు చేసుకుంది. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి. వెంకన్న, మండల కార్యదర్శి బి.టి. దొర గిరిజనులకు మద్దతు పలికారు.

రైవాడలో వంగవీటి విగ్రహావిష్కరణ

ఎమ్మెల్యేలు బండారు, పంచకర్ల ఘన నివాళి


రైవాడలో వంగవీటి విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు బండారు, పంచకర్ల


వడ్డాదిలో రంగా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ రాంబాబు, నాయకులు

దేవరాపల్లి: రైవాడలో దివంగత నేత వంగవీటి మోహన్ రంగా విగ్రహాన్ని మాడుగుల, పెందుర్తి ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ మూర్తి, పంచకర్ల రమేష్‌బాబు గురువారం ఆవిష్కరించారు. రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంగవీటి కేవలం కాపు నాయకుడు మాత్రమే కాదని, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వాండ్రాసి సింహాచలంనాయుడు, టి. రామునాయుడు, ఎం. హరి, కె.వెంకటరావు, కె.రమణ, వి.గణేష్, వాండ్రాసి రాములను అభినందించారు.

బుచ్చెయ్యపేట: వడ్డాదిలో వంగవీటి విగ్రహానికి పూలమాలలు వేసి జెడ్పీటీసీ దొండా రాంబాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు తదితరులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక యువత ఆధ్వర్యంలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు. కొండపాలెం, బుచ్చెయ్యపేట, రాజాం, తదితర గ్రామాల్లో ఈ వేడుకలు నిర్వహించారు.

అంగన్‌వాడీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

చోడవరం రూరల్: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలపై చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజుకు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల యూనియన్ ప్రతినిధులు గురువారం వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఇస్తున్న 11,500 వేతనం పెరిగిన నిత్యావసర ధరలకు చాలడం లేదని వాపోయారు. జీతాలు పెంచాలని, గ్రాట్యుటీ, పెన్షన్ బెనిఫిట్స్, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు.

విద్యా సంస్థల బంద్ ప్రశాంతం

• నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్
• విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు, మానవహారాలు


నర్సీపట్నం: పాఠశాల ముందు ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు


చోడవరంలో ర్యాలీ చేస్తున్న పీడీఎస్‌వో నాయకులు, విద్యార్థులు

చోడవరం/రోలుగుంట: పీడీఎస్‌వో ఆధ్వర్యంలో చోడవరం పట్టణంలో భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కాలేజీ గ్రౌండ్ నుంచి విద్యార్థులంతా మెయిన్‌రోడ్డుపై పాత బస్టాండ్, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా కొత్తూరు జంక్షన్‌కు ర్యాలీగా చేరుకున్నారు. అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. నీట్ పరీక్షల్లో అవకతవకలపై విచారణ చేయాలని ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌వో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ భాస్కర్ మాట్లాడుతూ నీట్ పరీక్ష ఒక రోజు ముందే ప్రశ్నపత్రాన్ని లీక్ చేసి సోషల్ మీడియాలో పెట్టడంపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పరీక్ష ఫలితాలు ఎన్నికల ఫలితాల రోజున విడుదల చేయడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. నీట్, సీఈయూటీ తరహా పరీక్షలు రద్దు చేయాలన్నారు. ఈ ఆందోళనలో పీడీఎస్‌వో ప్రతినిధులు ఎ. మౌనిక, వై.ధరణి, బి. రాజేష్, రామకృష్ణ, పి. వంశీ పాల్గొన్నారు.

నర్సీపట్నం/నాతవరం/మాకవరపాలెం: నీట్ స్కామ్‌పై ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ సంఘాలు చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. బంద్‌తో పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మూతపడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు గీతాకృష్ణ, ఫణీంద్రకుమార్ మాట్లాడుతూ నీట్ స్కామ్‌కు పాల్పడిన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. ముంబై ఐఐటీ నుంచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

నర్సీపట్నం: మున్సిపాలిటీలోని ఇండో సబ్ స్టేషన్ మరమ్మతుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఎగ్జిటివ్ ఇంజనీర్ వి.డి. రామకృష్ణారావు తెలిపారు. ఏరియా ఆస్పత్రి, పోలీసు స్టేషన్, బొంతువీధి, కొత్తవీధి, తురకబడి, వెలమవీధి, గచ్చపువీధి, అబిద్‌సెంటర్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

‘అల్లూరి స్మారక మందిరానికి బస్సు సౌకర్యం కల్పించాలి’

నర్సీపట్నం: అల్లూరి సీతారామరాజు నడయాడిన పద్మనాభం మండలం పాండ్రంగి నుంచి అనకాపల్లి వరకు ఉన్న బస్సు సౌకర్యాన్ని కృష్ణాదేవిపట్నం లోని అల్లూరి స్మారక మందిరం వరకు పొడిగించాలని వెనుకబడిన వర్గాల సంఘం సభ్యుడు కె.శివనారాయణరాజు కోరారు. ఈ మేరకు ఆర్డీవో కార్యాలయ ఏవో రాజ్యలక్ష్మికి గురువారం ఆయన వినతిపత్రం అందజేశారు. పర్యాటకులను దృష్టిలో పెట్టుకుని బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. విషయాన్ని ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్తానని ఆమె హామీ ఇచ్చారు.

ఎం. అలమండ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక


గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ దాడి జగన్

దేవరాపల్లి: ఎం. అలమండ గ్రామాన్ని ప్రజల సలహాలు, సూచనలతో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని సర్పంచ్ దాడి జగన్ అన్నారు. సర్పంచ్ జగన్ అధ్యక్షతన గురువారం ఎం. అలమండలో గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గత ప్రభుత్వ హయాంలో మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సహకారంతో తారు రోడ్లు, సీసీరోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్స్, జల జీవన్ మిషన్ పనులు, గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను నిర్మించామన్నారు. రానున్న కాలంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగు పర్చేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ఎంపీటీసీ పోతల వెంకటరావు, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్, పాల సంఘం అధ్యక్షుడు పొలిపిరెడ్డి రమణ, పంచాయతీ పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం

దేవరాపల్లి ఇన్‌చార్జి ఎంపీడీవో అప్పలరాజు

దేవరాపల్లి: సమష్టి కృషితో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేద్దామని ఇన్‌చార్జి ఎంపీడీవో ఎస్. అప్పలరాజు తెలిపారు. ఆయన్ను మండలంలోని పంచాయతీ కార్యదర్శులంతా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అందరి సహకారంతో పనిచేయాలని సూచించారు. ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని, పంచాయతీ కార్యదర్శులు ఎల్. లింగన్న, టి. పవన్, పి. అప్పలనాయుడు, జె. అప్పారావు, శివ ప్రసాద్, పి. యశోద, సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా జీసస్ గాస్పల్ ట్రైబుల్ పాస్టర్స్ ఫెలోషిప్


పాస్టర్లకు బహుమతులను అందించిన టైటస్, గ్రేస్ టైటస్ దంపతులు

దేవరాపల్లి: జీసస్ గాస్పల్ ట్రైబుల్ పాస్టర్స్ ఫెలోషిప్ కార్యక్రమం జీనబాడు జె.ఎస్.ఎం చర్చిలో గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దైవ సేవకులు, విశ్వాసులు భారతదేశం, ప్రపంచ క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిస్సీ మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవ. బిషప్ గొర్లె టైటస్, గ్రేస్ టైటస్ దంపతులు పాస్టర్లను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం పాస్టర్లకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జీసస్ గాస్పుల్ ట్రైబుల్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ యు. జాను, సెక్రటరీ దేవరాజు, వైస్ ప్రెసిడెంట్ ఇమ్మానియేల్, ట్రెజరర్ మింట్పాల్, అడ్వైజర్ కె.దావీదు, జైరాజు, కాశీపురం సీయోను ప్రార్థన మందిరం సంఘ సభ్యులు పాల్గొన్నారు.